సమస్యల 'తోరణం'

- కూర్పు: సుధాకర్ అత్తిలి.

1. ఆనంద్, వివేక్ మరియు స్వరూప్‌లు ఒక పరుగు పందెంలో పాల్గొన్నారు. వారు పరిగెట్టిన దూరము ఒకటిన్నర కిలోమీటరు (1500 మీటర్లు). ఆనంద్ - వివేక్ కంటె 30మీటర్లు ముందుగా, స్వరూప్ కంటె 100 మీటర్లు ముందుగా గమ్యమును చేరెను. వివేక్, స్వరూప్‌లు అదే విధముగా పరిగెట్టినచో వివేక్ - స్వరూప్ కంటె ఎన్ని మీటర్లు ముందు గమ్యాన్ని చేరగలడో కనుక్కోండి.
2. OTTFFSSEN అనే బాణిని నిశితముగా పరిశీలించండి. తరువాత తొమ్మిది అక్షరములను చెప్పుకోండి. విశదీకరించండి.
3. ఒక గుడ్డను కత్తిరించే యంత్రము ఒక సెకనుకు ఒక అడుగు పొడవుగలిగిన గుడ్డను కత్తిరించగలదు. 100 అడుగుల పొడవుగలిగిన ఆ చుట్టను అడుగు పొడవుగల 100 ముక్కలుగా కత్తిరించడానికి ఎంత సమయము పడుతుంది?
4. $25 \times P = 25 + P$ అయిన, P విలువ ఎంత?
5. 1/27 మరియు 1/37 యొక్క విలువను ఆవర్తన దశాంశముగా వ్రాయండి. వాటి విశేషము ఏమిటి?
6. $2^n = n^2$ అయినచో, 2 కాకుండా, n విలువ ఎంత?

సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ ***సెప్టెంబరు 15****. మీ సమాధానములు తపాలా ఉత్తరము ద్వారా గాని, ఈ-మెయిలు ద్వారా గాని ఈ క్రింది చిరునామాకు పంపవచ్చు.*

Mailing Address :
Editor, Sanghamitra, 12176 Vivacite Walk, Apt# B, Saint Louis, MO 63146.
e-mail : susri@sanghamitra.org

కనుక్కోండి!

ఒక పావలా చుట్టూ ఆ పావలాను తాకుతున్నట్లుగా ఎన్ని పావలాలను అమర్చవచ్చు?
ఒక అర్ధ రూపాయి బిల్ల చుట్టూ దాన్ని తాకుతున్నట్లు ఎన్ని అర్ధరూపాయి బిల్లలను అమర్చవచ్చు?
సమాధానమునకు ఇక్కడ ➔ భూతద్దముతో చూడండి.

క్రిందినీయబడిన నియమములను అనుసరిస్తూ, క్రింది పట్టికలో అంకెలను నింపండి.

1. మొదటి రెండు పట్టికలను వరుసగా 1 నుండి 9 వరకు, 5 నుండి 13 వరకు నింపండి.
2. ప్రతి అడ్డపు వరుసలోని, ప్రతి నిలువు వరుసలోని, ప్రతి కర్ణములోని అంకెల మొత్తము సమానముగా ఉండాలి.
3. మూడవ పట్టికను, మొదటి రెండు పట్టికలలోని అంకెల/సంఖ్యల మొత్తముగా వ్రాయండి.
4. మూడవ పట్టిక విషయములో "ప్రతి అడ్డపు వరుస మొత్తము, ప్రతి నిలువు వరుస మొత్తము, ప్రతి కర్ణము యొక్క మొత్తము సమానముగా ఉండాలి." అనేది వర్తిస్తుందా?

+

=